# మాజీ సీఎం కేసీఆర్ అహర్నిశల కృషి, అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** మాజీ సీఎం కేసీఆర్ అహర్నిశల కృషి, అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు . తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు మాజీ సీఎం అహర్నిశల కృషి ఫలితంగా తెలంగాణ కళ సాకారమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, సిద్దాల పెద్ద బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, దిండు భూపేష్ గౌడ్, బొక్క రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు హనుమంతరావు, శీను నాయక్, సిద్దాల చిన్న బీరప్ప , నర్సిరెడ్డి, బాల్రాజ్ ,సిద్దాల అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సునీత బాలరాజ్, పంతంగి మాధవి, లలితా జగన్, నూర్జహాన్ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్
## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మహేశ్వరం టౌన్‌లోని పీఎస్‌వై ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ శ్రేణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అమరవీరులను తలచుకుంటూ లేచి నిలబడి 2 నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, పదేళ్లపాటు సమర్థవంతమైన పాలన అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన నిలిపారని కొనియాడారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, పారిశ్రామికాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు సాధించిన ప్రగతి, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు ఆయన దూరదృష్టి, నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, త్వరలో ప్రారంభమయ్యే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి మహేశ్వరం నియోజకవర్గ సత్తాను మరోసారి చాటాలని ఆమె పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ గులాబీ జెండాను విజయపథంలో నడిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కలెక్టర్ ను కలిసిన యేల్మేటీ




**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అమరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి యేల్మేటీ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ క్యారగారి శ్రీధర్, రావుల లింగం, గణేష్, ధనరాజ్ గౌడ్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు సహాయం కోసం పోలీసుల వైపే చూస్తారు

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :**
సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు సహాయం కోసం పోలీసుల వైపే చూస్తారని, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత పోలీసులపైనే ఉందని పహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పోలీసులు ప్రతిజ్ఞ చేశారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం మరింత పెరగాలని, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. ప్రజా స్నేహపూర్వకంగా మారినప్పుడే ప్రజల విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ దెబోర, ఎస్సైలు దయాకర్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక గులాబీ జెండా



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జల్ పల్లి డివిజన్ 65 లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సంబరాల్లో ముఖ్య నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, యంజాల జనార్దన్, వాసు బాబు, యంజావ అర్జున్, సుభాష్, నగేష్ ముదిరాజ్, భూషణం, నవపేట ఆంజనేయులు, అబ్బాస్, శంకర్, సాదిక్, నవీన్ మహిళా నాయకురాలు పద్మ, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకైన గులాబీ జెండా నీడన, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో డివిజన్ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు డివిజన్ ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు, గులాబీ సైనికులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి కోసం నేటి యువత ముందుకు రావాలని బీఆర్ఎస్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, షేక్ అఫ్జల్, మన్సూర్ అలీ, బర్కత్ అలీ, వాసు బాబు, యంజాల అర్జున్, మగ్ధూం పటేల్, నాగభూషణం, ఆరిఫ్ అలీ, శంకర్, తదితరులు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని షాహీన్ నగర్ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ గీతాన్ని ఆలపించి అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి కోసం, మళ్లీ భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి నేటి యువత ముందుకు రావాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### జై తెలంగాణ, జై బీజేపీ, జై మోడీ



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాపూర్ మండలం, జీహెచ్ఎంసీ పరిధిలోని 62వ వార్డులో భారతీయ జనతా పార్టీ బడంగ్‌పేట్ క్లస్టర్ ఉపాధ్యక్షుడు క్యారగారి అరవింద్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కోపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ పోషించిన కీలక పాత్రను గుర్తుచేసి, తెలంగాణ చిన్నమ్మగా పేరుగాంచిన కీర్తిశేషులు సుష్మా స్వరాజ్ సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పార్లమెంట్‌లో దేశవ్యాప్తంగా అందించిన మద్దతును వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ , బీజేపీ ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ , బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జోరాల ప్రభాకర్, బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండె నాగార్జున బాబు, మాజీ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ కొంతం సంపత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, గడ్డం భాను తేజ, ధనరాజు, ఆనంద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ?

## జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, అంబేద్కర్, జయశంకర్ సార్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు షేక్ అఫ్జల్, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

